క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కల్వకుర్తి టౌన్: తెలంగాణ సాంఘిక గురుకుల సంక్షేమ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాల కోసం ఆసక్తిగల విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గురుకులాల అధికారి దానం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు గడువు ఉందని వివరించారు. ఫిబ్రవరి నెలలో 11వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొల్లాపూర్: మండలంలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాకేష్‌కుమార్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలో పలు చోట్ల మెయింటనెన్స్ పనులు కారణంగా కరెంట్ సరఫరా నిలిపివేస్తునట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

మంత్రిని కలిసిన వీఆర్‌ఏల సంఘం నాయకులు

కందనూలు: రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో జిల్లాకు చెందిన వీఆర్‌ఏ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏ సంఘం నాయకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వీఆర్‌ఏలకు రెగ్యులర్ చేస్తూ.. వివిధ డిపార్ట్‌మెంట్‌లో సర్దుబాటు చేశారని పేర్కొన్నారు. ఐడీలు రాక, జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

నేడు నాటక ప్రదర్శన

కల్వకుర్తిరూరల్: మండంలోని మార్చాలలో గురువారం సంఘం శరణం గచ్ఛామి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నాటక ప్రదర్శన ఉంటుందని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కిషోర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో మార్చాలలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సాయంత్రం 6 గంటలకు నాటక ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ఊర్కొండ: మండలంలోని రాచాలపల్లిలో బుధవారం సీతారామాంజనేయస్వామి, శివాలయ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిఒక్కరు భక్తిభావంతో మెలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు సావిత్రిబాయి అవార్డు

బల్మూర్: మండలంలోని విరంరాజ్‌పల్లి అంగన్‌వాడీ టీచర్ గండు భారతిగౌడ్‌కు సావిత్రీబాయి అవార్డు దక్కింది. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంత్రి సీతక్క అవార్డును అందజేశారు. సమాజంలో మహిళ పాత్ర, మానవత్వం, ఉచిత న్యాయం, విద్య ఇతర రంగాల్లో విశిష్ట సేవలకు గాను గుర్తింపుగా అవార్డుకు ఎంపికచేశారు. జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు డేగ అనీల్‌గౌడ్ ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి



పాన్‌గల్: మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని సంఘం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పెరుమాళ్ల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా పుట్టపాక కృష్ణ, గడ్డం వెంకటేష్, రాములు, ప్రధాన కార్యదర్శులుగా గంధం మహేష్, గజ్జల నర్సింహ, సలహాదారులుగా భారీమావులు, పెరుమాళ్ల బాలయ్య కార్యదర్శులుగా ఎర్రం సిద్ధు, జూటుకూరు కుర్మయ్య, ప్రచార కార్యదర్శులుగా మధు, రాజు, కోశాధికారిగా శ్రీరాములును ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. నూతన కమిటీ సంఘం బలోపేతం కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు, జిల్లా ఇన్‌చార్జ్ గంధం లక్ష్మయ్య, సమన్వయకర్త గంధం గట్టయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ మండలం రాచూర్‌లో



ఉప్పునుంతల మండలం దాసర్లపల్లిలో..



వంగూరు మండలం తిప్పారెడ్డిపల్లిలో

కొనసాగుతున్న ప్రజాపాలన

కల్వకుర్తిరూరల్: మండలంలోని లింగసానిపల్లి, కురుమిద్ద, వేపూరు, యంగంపల్లి గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మొత్తం 2000 మంది దరఖాస్తులు చేసుకున్నారని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోవర్ధన్, ఎంపీడీఓ అంజనేయులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని సింగవరంలో నిర్వహించిన గ్రామసభ్యలో ఎంపీడీఓ రామయ్య, అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మదుగం నర్సింహ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వంగూరు: మండలంలోని పోల్కంపల్లి, చౌదర్‌పల్లి, నిజాంబాద్, తిప్పారెడ్డిపల్లి గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కేవీఎన్‌రెడ్డి, తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీఓ విజయభాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పండిత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని దాసర్లపల్లి, మామిళ్లపల్లి, పెద్దాపూర్, మొల్గరలో నిర్వహించిన గ్రామసభల్లో మండల ప్రత్యేకాధికారి శ్రీధర్ హాజరయ్యారు. ప్రజల నుంచి దరఖాస్తులు అందుకున్నారు. రేషన్ కార్డు లేని వారు విడిగా తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేకాధికారి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు,



వేపూరులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు

తహసీల్దార్ తాబితారాణి, ఎంపీఓ నారాయణ, సర్పంచ్‌లు స్వర్ణలత, శిరీష, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

లింగాల: మండలంలో పద్మన్నపల్లి, దారారం, సూరాపూర్, దత్తారం, అవుసలికుంట గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మొత్తం 2,258 దరకాస్తులు అందాయని ఎంపీడీఓ గీతాంజలి తెలిపారు. తహసీల్దార్ ఉమ, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలోని 22 వార్డులకు కలిపి 968 దరఖాస్తులు అందాయని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు.

వెల్దండ: మండలంలోని రాచూర్‌లో 497, కుప్పగండ్లలో 597, కంటోనిపల్లిలో 170, తిమ్మినోనిపల్లిలో 386 చొప్పున మొత్తం 1650 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. తహసీల్దార్ రవికుమార్, మండల ప్రత్యేక అధికారి పత్యానాయక్, ఎంపీఓ సునీత, ఆయా గ్రామాల సర్పంచులు జయమ్మ, శారదమ్మ, రామకృష్ణ, రామచెంద్రారెడ్డి, ఎంపీటీపీ గుత్తి వెంకటయ్యయాదవ్, తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని జొన్నలబొగుడ, చిన్నకొత్తపల్లి, చిన్నకార్పాముల గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. 1406 దరఖాస్తులు అందాయని అధికారులు పేర్కొన్నారు. జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, ఎంపీటీసీ సూర్యప్రతాప్ గౌడ్, ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి చిన్నకార్పాములలో..



పెంట్లవెల్లి మండలం సింగవరంలో..

ఆధార్ కేంద్రాలను ఓపెన్ చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండల కేంద్రాల్లో కొన్ని రోజులుగా మూసివేసిన ఆధార్ కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 16 ఆధార్ కేంద్రాలు మాత్రమే పనిచేస్తున్నాయని, వివిధ కారణాలతో ఆధార్ కేంద్రాలను మూసివేశారని, వాటిని వెంటనే ఓపెన్ చేయాలని అధికారులను కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కరించాలన్నారు. రోజుల తరబడి ఆధార్ అప్‌డేట్ కోసం పడిగాపులు కాయాల్సి వస్తుందని ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ఆధార్ కేంద్రాలను ఓపెన్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గుంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

సామర్థ్యాలు పెంచేలా బోధన

పాన్‌గల్: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు పెంచేలా బోధన సాగించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ సూచించారు. బుధవారం మండలంలోని మాందాపూర్ ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రార్థన సమయంలో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం, సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం నాణ్యతగా అందించేలా హెచ్‌ఎంలు భోజనాన్ని పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుచిత్ర, కల్పన పాల్గొన్నారు.

సావిత్రిబాయికి ఘన నివాళి

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ, ఐద్వాతో పాటు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటాలకు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసమానతలు, వివక్షత రూపుమాపేందుకు ఆమె ఎంతో కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. బీఎస్పీ నాయకులు పృథ్వీరాజ్, కల్యాణ్, నాగేష్, బాలరాజు, రామకృష్ణ, ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత, సీపీఎం నాయకులు కొంపల్లి అశోక్, నాయకులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న మహిళలు

కల్వకుర్తి: మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి ఎంతో కృషి చేశారని ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. బహుమతులను అందజేశారు. కౌన్సిలర్ శ్రీను, ఎజాస్, వైస్ ప్రిన్సిపాల్ వేణయ్య, పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలో సావిత్రిబాయి చిత్రపటానికి భారత జాగృతి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు పావని పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సబ్‌ప్లాన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. దారమోని గణేష్, షకీల్, శారద, రాజేందర్, ఆనంద్ కుమార్, పెద్దయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: సావిత్రిబాయి గొప్ప సంఘ సంస్కర్త అని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. పట్టణంలో సావిత్రిబాయి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంతో పాటు గువ్వలోనిపల్లి, వెల్టూరు న్యూమూన్ పాఠశాలలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. ఆమె చేసిన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు.

దోమలపెంట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి జయంతి వేడుకల్లో హెచ్‌ఎం నాగయ్య హాజరై మాట్లాడారు. పూలే ఆశయాలు సాధిద్దామన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఆమె జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు సంజీవ్‌కుమార్ యాదవ్, మట్ట వెంకటయ్యగౌడు, మల్లేష్‌ముదిరాజ్, వెంకటయ్యముదిరాజ్, శివ తదితరులు ఉన్నారు.

మన్ననూర్: స్థానిక పీటీజీ, ఆశ్రమ, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలతో పాటూ గిరిజన ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకను నిర్వహించారు. అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ హాజరయ్యారు. హెచ్‌ఎం సిద్ధార్థ మహదేవ్, ఎంపీపీ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ పద్మావతి, రూపాదేవి, రాధాబాయి, చంద్రకళ, ఉసేనమ్మ, రాజేశ్వరి, గీత, లలిత పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట లిటిల్ సోల్జర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. ఆది లాలయ్య, యాదవ జాగృతి సేవా సమితి అధ్యక్షుడు యాపట్ల శేఖర్, సోమనాథ్‌లు నివాళులర్పించారు. మాజీ వార్డు సభ్యులు రాజు, రామకృష్ణ, కుర్మయ్య, దానయ్య, పాల్గొన్నారు.



కల్వకుర్తిలో..



అచ్చంపేటలో

వంగూరు: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 193వ జయంతిలో అధికారులు, ఉపాధ్యాయులు హాజరై నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యులు కేవీఎన్‌రెడ్డి, తహసీల్దార్ కిరణ్మయి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతిని బీసీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కురుమూర్తి, అధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు.



దోమలపెంటలో



కోడేరు బస్టాండ్‌లో..



ఉప్పునుంతల మండలం గువ్వలోనిపల్లిలో..

ఇంటింటికి అయోధ్య అక్షతలు



వెల్దండ మండలం పెద్దాపూర్‌లో అక్షతలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

మన్ననూర్: స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం అయోధ్య అక్షతలను ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అక్షతలు, అయోధ్య సమాచారం, ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా అయోధ్య కరసేవక్ పుల్జాల శేఖర్ మాట్లాడుతూ ఈ నెల 22న ప్రతి ఇంటిలో ఐదు దీపాలు వెలిగించుకోవాలని సూచించారు. జయమ్మ, ప్రభావతమ్మ, అంబబాయి, రామేశ్వరమ్మ, శ్రీనివాసులు, సైదులు, శివాజీ, బాలకృష్ణ పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్‌లో రామ హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో అయోధ్య రాముడి అక్షతలను ఇంటింట పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు ఉన్నారు.

లింగాల: మండలంలోని అప్పాయపల్లిలో ఇంటింటికి అయోధ్య రాముడి అక్షతలకు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సత్యేశ్వరం, ఎంపీటీసీ కాశీనాథం, ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీంద్రాచారి, పర్వతాలు, కృష్ణయ్య, మల్లేష్, తుల్సిరాం, అశోక్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మన్ననూరులో ..

రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



కల్వకుర్తిలో వాహనదారులకు సూచనలు చేస్తున్న సీఐ ఆంజనేయులు



ఉప్పునుంతలలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ, పోలీసు సిబ్బంది

కల్వకుర్తి టౌన్: రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సీఐ ఆంజనేయులు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో వాహనాలను ఎస్ఐ రమేష్‌తో కలిసి తనిఖీ చేశారు. అనంతరం సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో ఎస్ఐ గురుస్వామి వాహన తనిఖీలు నిర్వహించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను స్టేషన్‌కు తరలించారు. వాహనాలపై పెండింగ్‌లో ఉన్న చలాన్లను ప్రభుత్వ రాయితీతో కట్టించారు.

వెల్దండ: మండల కేంద్రంలోని హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారిపై ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు నంబర్‌ప్లేట్, పత్రాలు సక్రమంగా లేని ఒక ట్రాక్టర్, 25 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

లింగాల: మండలంలోని అవుసలికుంటలో కమ్యూనిటీ పోలీసింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చారించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దకొత్తపల్లిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్

పెద్దకొత్తపల్లి: పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు యువసేన నాయకుడు రాజేష్ సొంత ఖర్చుతో క్యాలెండర్లను సమకూర్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, సర్పంచ్‌లు చిన్నయ్య, రాంలాల్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీటీసీ రవికుమార్, ఉపసర్పంచ్‌లు మల్లయ్య, శ్రీధర్‌రావులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట బుధవారం మండల విద్యాధికారి రామారావు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) 2024 డైనందిని, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లపై ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగర శ్రీనివాసులు, రాష్ట్ర సేవ విభాగ్ కన్వీనర్ పెంట్యా నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అరవిందరావు, జిల్లా కార్యదర్శి జగదీశ్వర్, సభ్యులు రమేష్, రాము, గోవర్ధన్, నాచ, రమేష్ రాథోడ్, సతీష్, ఆంజనేయులు, రాజేష్, నాగేశ్వర్ రావు, రాంగోపాల్ గౌడ్ పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో బుధవారం టీఎస్‌యూటీఎఫ్ 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అండగా ఉంటామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ ఎంఈఓ శంకర్‌నాయక్, , మండల అధ్యక్షుడు నాగభూషణం, కార్యదర్శి రవి, గౌరవ అధ్యక్షుడు యాదగిరి, సంఘం సభ్యులు, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూర్బన్ పనులు నాణ్యతగా చేపట్టాలి

పెద్దకొత్తపల్లి: మండలంలోని పెద్దకార్పాములలో రూర్బన్ మిషన్ పథకం ద్వారా చేపట్టిన నిర్మాణ పనులను బుధవారం సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ పరిశీలించారు. పనులు నాణ్యతగా లేకపోవడంతో అధికారులపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పాలశీతలీకరణ కేంద్రం, కోల్డ్ స్టోరేజీ, లైబ్రరీ బిల్డింగ్, మీసేవా కేంద్రం, మినీ స్టేడియం నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టకపోవడంతో కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణంలో ఉన్న పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలన్నారు. విజయ డెయిరీ డీడీ సత్యనారాయణ, పీఆర్‌ఈఈ దామోదర్‌రావు, రూర్బన్ ఈఈ ప్రతాప్, డీఆర్‌డీఓ నర్సింహరావు, ఏడీఏ శ్రీనివాస్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు, విష్ణు, రమేష్, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, పాల్గొన్నారు.

చెంచుల ఆధార్ నమోదు అయోమయం

మన్ననూర్: నల్లమల అటవీ లోతట్టు ప్రాంతం నుంచి ఆధార్ కార్డుల కోసం వచ్చిన చెంచులు అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటి వరకు కొంత మంది చెంచులకు ఆధార్ లేకపోగా కొందరు పోగొట్టుకున్న వారి కోసం ప్రభుత్వం చెంచుల కోసం ప్రత్యేకంగా 3, 4, 5, 6, 9 తేదీలలో మన్ననూర్, అమ్రాబాద్, పదర, బల్మూర్, లింగాల, కొల్లాపూర్‌లలో చెంచుల కోసం ప్రత్యేకంగా ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఈర్లపెంట, భౌరాపూర్, పుల్లాయి పల్లి, అప్పాపూర్‌కు చెందిన సుమారు 70 మంది మన్ననూర్‌లోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం వద్ద సరైన ధ్రువపత్రాలు ఉన్నవారికి వివరాలు నమోదు చేశారు. పుట్టిన తేది ధ్రువపత్రం లేని కారణంగా కొందరికి అధికారులు ఆధార్ నమోదు చేయలేదు. దీంతో రాత్రి 8 గంటల వరకు కేంద్ర వద్దే చిన్నారులతో కలిసి పడిగాపులు పడ్డారు. సుమారు 40 కిలోమీటర్ల దూరం నుంచి ఆటో వచ్చినట్లు చెంచులు వాపోయారు.



ఆధార్ కేంద్రం ఎదుట రాత్రివేళ పడిగాపులు పడుతున్న చెంచులు